# పొంగులేటి, తుమ్మల జిత్తులమారి నక్కలు

- చిన్నయసూరి కథలో కరటక దమనకులు అనే నక్కలు వాళ్లే..
- వారి నటనకు ఆస్కార్ అవార్డులు దక్కినా తక్కువే..
- ఖమ్మం సభలో సీఎం కేసీఆర్ వాళ్లని పోల్చిన విధానం అక్షర సత్యం
- విలేకర్ల సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ' ఖమ్మం ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ కరటక దమనకులని పరోక్షంగా విమర్శించింది కాంగ్రెస్ పార్టీ నేతలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావునే. కేసీఆర్ ఈ సందర్భంగా చిన్నయసూరి రాసిన కరటక దమనకులనే నీతి కథను ప్రస్తావించారు. ఆ కథ రెండు గుంట నక్కల జిత్తుల గురించి. ఆ నక్కలు తమ నటనతో ఎలాంటి వారినైనా మోసం చేస్తాయి. పొంగులేటి, తుమ్మల కూడా అలాంటి నేతలే. వారి నటనకు ఆస్కార్ అవార్డు ఇచ్చినా తక్కువే. గత ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో పోటీ చేసిన తొమ్మిది మంది బీఆర్‌ఎస్ అభ్యర్థులు ఓడిపోవడానికి కారణం వారిద్దరే..' అని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుమ్మల ఎన్నికల్లో గెలవడం కోసం తనను వ్యక్తిగతంగా దూషిస్తూ దిగజారుతున్నారన్నారు. తాను చేపట్టిన అభివృద్ధి పనులను కూడా తుమ్మల తన ఖాతాలో వేసుకోవడానికి యత్నిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణల్లో ఒక్కటి నిజమని తేలినా తాను ముక్కు నేలకు రాస్తానన్నారు. తన ఆస్తిపాస్తులను ఖమ్మం ప్రజలకు రాసిస్తానన్నారు. ఈ ఏడాది జనవరి 18న నూతన కలెక్టరేట్ సమీపంలో జరిగిన బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభకు భూమి ఈనినట్లుగా జనం వచ్చారని, ఇదే స్థాయిలో ఆదివారం ఖమ్మంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు అలాగే వచ్చారన్నారు. ప్రజలు బారికెడ్లు నెట్టుకుని మరీ సభ లోపలికి వచ్చారన్నారు.

బీఆర్‌ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఉభయ జిల్లా కేంద్రాల్లో ఆదివారం నిర్వహించిన రెండు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయన్నారు. కేసీఆర్ ప్రసంగం ప్రజలను ఆలోచింపజేసిందని కొనియాడారు. ప్రజలు 10 ఏళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు


తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు, చిత్రంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మేయర్ నీరజ, ఖమ్మం ఏఎంసీ చైర్మన్ శ్వేత

చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఎన్నికల్లో గెలిపించాలన్నారు. కేవలం ఎన్నికల సమయంలో ప్రజల మధ్యకు వచ్చే వారిని నమ్మొద్దని పిలుపునిచ్చారు. రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసమే కొందరు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారన్నాని మండిపడ్డారు. సమావేశంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, ఖమ్మం ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ముఖ్యనాయకులు ఆర్జేసీ కృష్ణ, జహీర్ ఆలీ, ఖమర్, తాజుద్దీన్, శీలంశెట్టి వీరభద్రం, ఆకుల మూర్తి, డోకుపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 'గ్యారెంటీ'లకు ప్రజల్లో విశ్వాసం లేదు..

- చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలుచేయాలి
- రూ.73 వేల కోట్ల 'రైతుబంధు' ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే..
- కొణిజర్ల ప్రచారంలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు
- కేసీఆర్‌ను గెలిపించి హ్యాట్రిక్ సీఎం చేద్దాం: మదన్‌లాల్

కొణిజర్ల, నవంబర్ 6 : 60 ఏళ్లు అవకాశం ఇస్తే కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యమని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు విమర్శించారు. ఆ పార్టీ ఇస్తున్న ఆరు గ్యారెంటీలకు ప్రజల్లో విశ్వాసం లేదని అన్నారు. ఆ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముందుగా ఆ హామీలను వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. బీఆర్‌ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కొణిజర్ల మండలంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఎంపీ నామా హాజరయ్యారు. వైరా అభ్యర్థి మదన్‌లాల్‌తో కలిసి రాజ్యాతండా, అమ్మపాలెం, తనికెళ్ల, తుమ్మలపల్లి, బోడియాతండా, అన్నవరం, రామనర్సయ్యనగర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ముందుకు వచ్చిన బీఆర్‌ఎస్ అభ్యర్థి మదన్‌లాల్‌ను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. వైరా నియోజకవర్గంపై సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక దృష్టి ఉందని అన్నారు. ఖమ్మంలో ఇటీవల జరిగిన ప్రజాశీర్వాద సభకు హాజరైన సమయంలో వైరా రిజర్వాయర్ పరిధిలో సాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తాను, మదన్‌లాల్ కలిసి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. అన్నదాతలకు పంటల పెట్టుబడి సాయంగా రూ.73 వేల కోట్లను 'రైతుబంధు' కింద అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని వివరించారు. రైతుబంధులాంటి పథకం ప్రపంచంలో ఎక్కడా లేదని గుర్తుచేశారు. రైతుబీమా మాదిరిగానే ప్రజల కోసం కేసీఆర్ బీమాను కూడా అమలు చేయనున్నట్లు వివరించారు.


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మదన్‌లాల్

### కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేద్దాం: మదన్‌లాల్

బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని బీఆర్‌ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి మదన్‌లాల్ పేర్కొన్నారు. ఇందు కోసం ఆయనను హ్యాట్రిక్ సీఎంను చేద్దామని పిలుపునిచ్చారు. ఆయన ఆశీర్వాదంతో పోటీ చేస్తున్న తనకు మరింత మెజార్టీ అందించాలని కోరారు. తనను గెలిపిస్తే వైరాను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని మాట ఇచ్చారు. బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వై.చిరంజీవి, ఏలూరి శ్రీనివాసరావు, పోట్ల కవిత, డేరంగుల వెంకటరమణ, చల్లా మోహన్‌రావు, ఎం.సురేశ్, సీహెచ్ నాగేంద్రమ్మ, రాయల నాగేశ్వరరావు, కాంతమ్మ, పోట్ల శ్రీనివాసరావు, బోడపోతుల బాబు, డేరంగుల బ్రహ్మం, చల్లగుండ్ల నరసింహారావు (బుజ్జి), కిలారు కిరణ్, పాముల వెంకటేశ్వర్లు, జడ మల్లేశ్‌యాదవ్, బీ.కృష్ణ, చెరుకుమల్లి రవి, కిలారు మాధవరావు, బండారు కృష్ణ, దావా విజయ్, చల్లగుండ్ల రమేశ్, వడ్లమూడి శివ, అనుమోలు శ్రీను, రావుల వెంకయ్య, దుగ్గిన్ని శ్రీను, ధరావత్ బాబులాల్, భూక్యా మీటు, భూక్యా రాంలాల్, చల్లా నరసింహారావు, కొర్రా కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చుట్టపు చూపుగా వచ్చే వాళ్లను ఇంటికి పంపండి..

### 'భట్టి' హైదరాబాద్‌లో ఉన్నందునే మధిర అభివృద్ధి కాలేదు

### స్థానికంగా ఉండే నన్ను ఆశీర్వదించి గెలిపించండి

### ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ మధిర అభ్యర్థి కమల్‌రాజు

మధిర రూరల్, నవంబర్ 6 : మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క హైదరాబాద్‌లో ఉండి మధిర నియోజకవర్గాన్ని పట్టించుకోలదేని జడ్పీ చైర్మన్, బీఆర్‌ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు విమర్శించారు. అందువల్లనే నియోజకవర్గం అభివృద్ధి చెందలేని అన్నారు. అయినప్పటికీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఈ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టిందని వివరించారు. అందుకే ఎప్పుడూ హైదరాబాద్‌లో ఉంటూ చుట్టపు చూపుగా వచ్చి వెళ్లే భట్టి విక్రమార్కను ఇక ఈ ఎన్నికల్లో ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. స్థానికంగానే ఉంటూ ఎల్లప్పుడు ఇక్కడి ప్రజల కష్టసుఖాల్లో పాల్పంచుకుంటున్న తనను ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. మధిర మండలంలో సోమవారం పర్యటించిన ఆయన.. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి జాలిముడి, మల్లారం, రొంపిమల్ల, వెంకటాపురం, కృష్ణాపురం, నక్కలగరుబు, ఆత్కూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని అన్నారు. పథకాల ఫలాలను పొందిన వారంతా బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలని కోరారు. మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం వస్తేనే మ్యానిఫెస్టోలో చెప్పిన మరిన్ని పథకాలు అమలవుతాయని వివరించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని, కేసీఆర్‌ను మరోసారి సీఎం చేయాలని కోరారు. ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు మందడపు ఉపేంద్ర, ధీరావత్ లక్ష్మి, బుర్రి సునీత, మునగా వెంకట్రావమ్మ, అబ్బూరి సంధ్యారాణి, గుర్రం రామారావు, రావూరి శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు, చిత్తారు నాగేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, బిక్కి కృష్ణప్రసాద్, కరివేద సుధాకర్, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, కటికల వెంకటసత్యనారాయణరెడ్డి, రావూరి రామారావు, కరివేద వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మెండెం వెంకన్న, జిల్లేపల్లి ఆబురావు, అయిలూరి ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


హారతిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళా కార్యకర్తలు

# పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించండి..

- 60 ఏళ్లలో కాంగ్రెస్ చేయలేని అభివృద్ధిని పదేళ్లలో బీఆర్‌ఎస్ చేసింది
- మ్యానిఫెస్టోలోని పథకాలను సంక్రాంతి నాటికి అమలుచేస్తాం
- కల్లూరు ఎన్నికల ప్రచారంలో సత్తుపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర

కల్లూరు, నవంబర్ 6: 60 ఏళ్లలో కాలంలో కాంగ్రెస్ చేయలేని అభివృద్ధిని కేవలం పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందని సత్తుపల్లి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నియోజకవర్గ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య పేర్కొన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని కోరారు. ప్రజలకు అవసరమైన పథకాలను అందిస్తూ ప్రజా ప్రభుత్వంగా బీఆర్‌ఎస్ సర్కారు పేరు పొందిందని గుర్తుచేశారు. కల్లూరు మండలంలో సోమవారం పర్యటించిన ఆయన.. ఓబుల్‌రావుబంజర్, యజ్ఞనారాయణపురం, ముచ్చవరం, బాలాజీనగర్, కల్లూరు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసందోహం నడుమ డప్పువాయిద్యాలతో ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సండ్రకు ప్రజలు, మహిళలు, నాయకులు పూలు చల్లుతూ నీరాజనం పలికారు. ఎమ్మెల్యే సండ్ర కూడా ప్రతి ఇంటికీ, ప్రతి దుకాణానికీ వెళ్లి వెళ్లి ఓటర్లకు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. నియోజకవర్గ అభివృద్ధిని గమనించి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే గ్రామాల్లో కన్పించేవారని, ఎన్నికలు ముగిశాక పత్తా లేకుండా వెళ్లే వారని విమర్శించారు. తాను మాత్రం స్థానికంగానే ఉంటూ అందరి కష్టసుఖాల్లో పాల్పంచుకున్నానని గుర్తుచేశారు. మీలో ఒకరిగా ఉంటున్న తనను ఇక్కడి ప్రజలు మూడు ఎన్నికల్లోనూ ఆదరించారని, ఈ సారి కూడా ఆశీర్వదించి మరింత అభివృద్ధికి అవకాశం కల్పించుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో దళితబంధు పథకాన్ని నియోజకవర్గంలోని దళితులందరికీ అందిస్తామని అన్నారు. మ్యానిఫెస్టోలోని పథకాలను కూడా సంక్రాంతి నాటికి అమలు చేయడం ప్రారంభిస్తామని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి మద్దతు తెలపాలని కోరారు. ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు లక్కినేని నీరజ రఘు, మాన్‌సింగ్, గంగవరపు వెంకటేశ్వరావు, రావి సూర్యనారాయణ, బీరవల్లి రఘు, కట్టా అజయ్‌బాబు, పాలెపు రామారావు, లక్కినేని రఘు, బోబోలు లక్ష్మణరావు, కాటంనేని వెంకటేశ్వరరావు, పెడకంటి రామకృష్ణ, బొప్పన రామారావు, మద్దినేని శ్రీనివాసరావు, కాటేపలి రజనీ తదితరులు పాల్గొన్నారు.


పండ్ల వ్యాపారులను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సండ్ర